సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 12, జూన్ 2024 పేజీలు - 8

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని పేదింటి ఆడబిడ్డలకు వివాహ సమయంలో ప్రభుత్వం అండగా ఉండాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ రోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వారి క్యాంపు కార్యలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు మండల అధ్యక్షుడు బాలు నాయక్, అశోక్, తదితరులు ఉన్నారు.

# పోలీసులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

సూర్యాపేట క్రైమ్ మేజర్ న్యూస్: భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం, భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలు 2023 పై ప్రతి ఒక్కరికి పోలీసుకు శిక్షణ ఇవ్వడంలో భాగంగా జిల్లాలో మంగళవారం రెండవరోజు శిక్షణ శిభిరం నిర్వహించడం జరిగింది. సీనియర్ అడ్వకేట్, డిటెక్టివ్ ట్రైనింగ్ సెంటర్ అధ్యాపకులు డా. సాంబమూర్తి చట్టాలపై అవగాహన కల్పించారు. పోలీసులు చట్టాలపై పూర్తి అవగాహన, నైపుణ్యం ఉంటేనే వాటి అమలు సాధ్యమని కోర్టుల్లో కూడా కేసులను గెలవచ్చు అని, నేరస్తులను శిక్షలు అమలు చేయడం సాధ్యం అవుతుందని ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ అన్నారు. సిబ్బంది అందరూ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.






# ఖరీఫ్ ప్రణాళికలు... సిద్ధం

## జిల్లాలో పలుచోట్ల కురిసిన వర్షాలు

## పంట సాగులో నిమగ్నమైన రైతులు

## అంచనాలు సిద్ధం చేసిన వ్యవసాయశాఖ



నల్గొండ జిల్లా బ్యూరో

ఖరీఫ్ పంట సాగుకు రైతన్నలు సిద్ధమయ్యారు. గత కొన్న రోజులుగా జిల్లాలోని పలు మండలాల్లో కురుస్తున్న వర్షాలకు రైతులు తమ వ్యయసాయ పనుల్లో పంటలు వేయడానికి నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు అంచనాలను వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ సారి వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలోని గట్టుప్పల్ మండలంలో 37.03 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, నాంపల్లి మండలంలో 23.1 మి.మీ. వేములపల్లి మండలంలో 14.1 మి.మీ. మిర్యాలగూడ 12.4 మి.మీ, గుర్రంపోడ్ 11.3 మి.మీ, మాడ్గులపల్లి 10.1 మి.మీ. చండూరు 7.0 మి.మీ, మర్రిగూడ 6.0 మి.మీ, పెద్దవూర 5.2 మి.మీ, పి.ఎ.పల్లి 5.00 మి.మీ, తిరుమలగిరి సాగర్, చింతపల్లి, మునుగోడు మండలాల్లో 3.6 మి.మీ, కన గల్, అనుముల, నార్కట్‌పల్లి మండలాల్లో 2.7 మి.మీ, నిడమనూర్, అడవిదేవులపల్లి 1.9 మి.మీ, త్రిపురారం, నల్గొండ, కట్టంగూర్‌లలో 1.0 మి.మీ వర్షపాతం నమోదు కాగా అతితక్కువ కొండమల్లేపల్లిలో 0.4 మి.మీ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో జిల్లాలో పంటలు వేయడానికి 4.9 లక్షల ఎకరాలలో పంటలు వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ఎక్కువగా వరి, పత్తి, వేరుశనగ, పెసర్లు, మినుము పంట వేయడానికి ప్రణాళికలు సిద్ధమైనట్లు తెలుస్తుంది. గత కొన్నిరోజులుగా జిల్లాలోని పలు మండలాల్లో కురుస్తున్న వర్షాలకు రైతులు తమ వ్యవసాయ భూముల్లో పంటలు వేయడానికి నిమగ్నమయ్యారు. మృగశీరకార్తిలో విత్తనాలు అణువుగా వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పంటల సాగు అంచనాలకు వ్యవసాయ అధికారులు ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఎప్పటిలాగే జిల్లాలో ప్రధాన పంటగా వరి సాగు చేయనున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో సాగు విస్తీర్ణం సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం లేకపోలేదు. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ సారి వర్షాలు ఆశాజనకంగా ఉండనున్నట్లు పేర్కొంటున్నారు. అయితే వ్యవసాయ పరిస్థితులకు తగినట్లుగా వర్షాలుంటాయని నివేదికలు రావడంతో రైతుల్లో ఆశలు పెరిగాయి. దీంతో సాగు విస్తీర్ణం జిల్లాలో పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు.

# ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని సన్మానించిన పిట్టల బాలరాజు

భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో యాదాద్రి భువనగిరి మరియు జనగాం సేవాదళ్ ఆద్వర్యంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించుకన్నారు. ఈ సందర్భంగా యాదాద్రిభువనగిరి జిల్లా రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు మాటలాడుతు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గంలో బాగా కష్టపడి గెలుపించుకున్నామని, అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడ కాంగ్రేస్ పార్టీ అభ్యర్దులను గెలిపించుకోనుటకు సన్నధం కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన "ఆరు గ్యారంటి"పథకాలను ప్రజలకు వచ్చే విధంగా కృషి చేసి,పథకాల అమలును ప్రజలలోకి ప్రతి కాంగ్రేస్ నాయకులు మరియు కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. రాబోయో రోజులలో ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి నుంచి వచ్చే నిధులను భువనగిరి పార్లమెంట్ అబివృద్దికి దోహదపడాలని అన్నారు. ఈ



కార్యక్రమములో జనగాం జిల్లా సేవాదళ్ జనరల్ శ్రీనివాస్‌రెడ్డి, భువనగిరి జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, జనగామ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఆలేరు నుండి శ్రీనివాస్, నరసింహ, సోమ రవీందర్‌రెడ్డి పాల్గోన్నారు.

# జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు ఘన సన్మానం

కోదాడ, మేజర్ న్యూస్ : జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు శుభాకాంక్షలు తెలిపి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పందిరి ఫౌండేషన్ కార్యదర్శి ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహాదారు ఎస్ ఎస్ రావు, వాసవీ క్లబ్ ఆర్‌సీ చల్లా లక్ష్మీనర్సయ్య, వాసవీ క్లబ్ విజయం కోదాడ అధ్యక్షుడు గుండా ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# వెంకటయ్య మృతి బాధాకరం

## ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి కాలనీకి చెందిన ఎరుకల వెంకటయ్య గత కొన్ని రోజుల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే బాలు నాయక్‌వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. వెంకటయ్య మృతి చాలా బాధాకరమన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మనోధైర్యాన్ని కల్పించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్‌బాలు నాయక్ వారితో పాటు చందంపేట జెడ్పిటిసి బుజ్జి లచ్చి రామ్ నాయక్, దేవరకొండ జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యంను అందించిన "ధీన్ ధయాల్ జీ ఫౌండేషన్"

## - గాయపాక పృధ్వీరాజ్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని 23వ వార్డులోని బర్రె ముత్తయ్య మరణించడంతో విషయంను తెలుసుకున్న ధీన్ ధయాల్ జీ ఫౌండేషన్ ప్రదాన కార్యదర్శి గాయపాక పృధ్వీరాజ్ ఆద్వర్యంలో అట్టి కుటుంబ సభ్యులను పరామార్శించి,అ కుటుంబానికి ఫౌండేషన్ ద్వార 50కిలోల సన్న బియ్యంను అందించారు. వారికి మనోధైర్యం కల్గించారు.ఈ కార్యక్రమములో బర్రె శ్రీనివాస్, కొండమడుగు శివ, గంగారం శరత్, బర్రె రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట ర్యాలీని నిర్వహించిన బొందుగుల పాధమిక పాఠశాల ఉపాధ్యాయులు

రాజాపేట, మేజర్‌న్యూస్ ః జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే ఆదేశాల మేరకు మండల పరిదిలోని బొందుగుల ప్రాథమిక పాఠశాల ఎచ్ ఎం మరియు ఎపాధ్యాయులు కలసి గ్రామములో బడి బాట ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామములోని విద్యార్ధులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్దుల తల్లిదండ్రులకు విన్నవించారు.




# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

## వృద్దులకు చీరలు, దోతి, పండ్లు, అన్నదానం



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః మంగళవారం నాడు అవంతిపురంలో గల గురుసాయి వెల్ఫేర్ అసోసియేషన్ వృద్దాశ్రమంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొల్లచర్ల ఎంపిటిసి కుర్ర కాంతి కృష్ణ కాంత్ నాయక్ కుమారుడు హనీష్ కాంత్ పుట్టిన రోజు సందర్భంగా కుక్కడపు లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా భర్త ఇద్దయ్య వారి కుటుంబ సభ్యులు, లయన్ బిఎం నాయుడు సంయుక్తంగా వృద్దులకు చీరలు, దోతి, పండ్లు, అన్నదనా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ధర్మనాయక్, కొర్ర కృష్ణకాంత్ నాయక్ మాట్లాడుతూ వృద్దాప్యం అనేది పుట్టుక తర్వాత ప్రతి ఒక్కరు ఆ దశలో ఉంటారు కానీ వృద్దాప్యం అనేది తల్లిదండ్రులకు భారం కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, రవి, లయన్ బిఎం నాయుడు, మురహరి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధిక సహాయం అందజేత



గుండాల మేజర్ న్యూస్ః గుండాల మండల కేంద్రానికి చెందిన కోడూర మల్లేషు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అతని కుటుంబానాకి పదవ తరగతి బ్యాచ్ (98-99) విద్యార్థులు 15 వేల రూపాయలు ఆర్ధిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌలికార్ యుగంధర్, కోడపర్తి భాస్కర్, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

# అరాచకపు అవిశ్వాసం

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ సింగిల్ విండో బ్యాంక్‌లో తనపై పెట్టిన అవిశ్వాస తీర్మాణం అరాచకమైనదని, అక్రమమైనది అని సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సహకారం సంఘం చట్ట ప్రకారం మూడు సార్లు బ్యాంక్ సమావేశానికి హాజరుకాని డైరెక్టర్లను తొలగించే అధికారం చైర్మన్, సహకార సంఘానికి ఉంటుందన్నారు. అందులో భాగంగానే సంఘం డైరెక్టర్లు బయ్యని చంద్రశేఖర్, ఆకుల వెంకటేశ్వర్లు, మూడుసార్లు సమావేశానికి హాజరుకాకపోవడంతో వారిపై అనర్హత వేదు వేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ తనపై అవిశ్వాసం తీర్మాణ నోటస్ కాపీలో వారి సంతకాలు చెల్లవు అని ఈ నెల 18వ తేది వరకు స్టే విధించిన ట్రిబ్యునల్ కోర్టు కాపీని డిసిఓకి అందించినప్పటికీ ఇచ్చిన తీర్పు ఉల్లంఘిస్తూ ఏకపక్షంగా సమావేశం నిర్వహించడం సరికాదు అన్నారు. డిసిఓ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ నేను కూడా కోర్టులో చూసుకుంటానని తనను బెదిరిస్తూ మాట్లాడటం ఎంతవరకు సమంజసమని అన్నారు. చట్టప్రకారం కాకుండా సహకార సంఘం చట్ట నియమ, నిబంధనలకు విరుద్దంగా ఈ నెల 18వ తేది వరకు స్టే విధించినప్పటికీ అధికార దాహంతో నిర్వహించిన ఈ సమావేశం చెల్లదని చైర్మన్ అశోక్ రెడ్డి అన్నారు.



# ది కోదాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సుందరి వెంకటేశ్వర్లు

## ఘన సన్మానం





కోదాడ, మేజర్ న్యూస్ : ది కోదాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సుందరి వెంకటేశ్వర్లు రెండోసారి నియమితులయ్యారు. ఆయనను బులియన్ మర్చంట్స్ నాయకులు ఘనంగా సన్మానించారు. పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యదర్శి ఉప్పల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి నవీన్, పాయిలి రమేష్, బరపాటి శంకర్ రావు, ఆరె నవీన్, మేకల నరేష్, బుడిగెం నరేష్, నలమాద సాయి కుమార్, బుడిగెం రాజేష్, శ్రీరాం శ్రీనివాస్, సీహెచ్ రాము, రామకృష్ణ పాల్గొన్నారు.

# చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డిపై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు డిసిఓ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. వైస్ చైర్మన్‌తో పాటు 9 మంది డైరెక్టర్లు అవిశ్వాసానికి అనుకూలంగా చేతులెత్తడంతో అవిశ్వాసం నెగ్గినట్లు తెలిపారు. సంఘం డైరెక్టర్లు ప్రకటించిన అవిశ్వాసంపై చైర్మన్ అశోక్ రెడ్డి సహకార ట్రిబ్యునల్‌కు వెళ్లారని ఈ నెల 18కి వాయిదా వేయాలని సహకారం ట్రిబ్యునల్ స్టే వ చ్చిందని డిసిఓ చెప్పడంతో ఆగ్రహించిన డైరెక్టర్లు కార్యాలయం ఎదదుట ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నాయకులు డిసిఓకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఎట్టకేలకు పదకొండున్నరకు డిసిఓ వచ్చి సమావేశం నిర్వహించారు. 13 మంది డైరెక్టర్లలో వైస్ చైర్మన్ పేవపూడి వెంకటేశ్వర్లతో పాటు డైరెక్టర్లు గుర్రం లక్ష్మి నర్సింహ్మారెడ్డి, ఆకుల వెంకన్న, బుషిపాక సుజాత, బండ పద్మ, తాళ్లపల్లి స్వామి, బయ్యని చంద్రశేఖర్, జిట్ట లక్ష్మణ్, కారుపోతుల ముత్తయ్య అవిశ్వాసానికి అనుకూలంగా చెతులెత్తడంతో అవిశ్వాసం నెగ్గినట్లు తెలిపారు. సహకార ట్రిబ్యునల్ ఇచ్చిన స్టే మేరకు ఈ నెల 18 వరకు వాయిదా వేయాలని చైర్మన్ అశోక్ రెడ్డి తాము చేతులెత్తి మద్దతు తెలిపినందుకు అవిశ్వాసం ఆమోదించాలని డైరెక్టర్ల మధ్య కొంతసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. ఎలాంటి అవాంఛనీయం సంఘటనలు చోటు చేసుకోకుండా రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు మోత్కూర్ ఎస్సై శ్రీకాంత్ రెడ్డిలు భారీ పోలీస్



బందోబస్తు నిర్వహించారు. నూతన చైర్మన్ ఎన్నికకు ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తావని అధికారి చెప్పారు.



# మెతుకు రాములుకు నివాళి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పాటిమట్ల గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మెతుకు రాములు అనారోగ్యంతో మృతిచెందగా సిపిఎం ఆధ్వర్యంలో ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లుయాదగిరి మాట్లాడుతూ పాటిమట్ల గ్రామంలో నిబద్ధత కలిగిన సిపిఎం పార్టీ కార్యకర్తగా, ప్రజాసమస్యలపై జరిగిన అనేక పోరాటాలలో పాల్గొన్నారని, ఎర్రజెండా పట్టి, కడవరకు కమ్యునిస్ట్‌గా జీవించారని కొనియాడారు. సిపిఎం పార్టీ పాటిమట్ల గ్రామశాఖ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదిర్శి గుండు వెంకటనర్సు, శాఖ కార్యదర్శి రాచకొండ కనకయ్య, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య, బండి రవి, అంజయ్య, దొండ నాగరాజు పాల్గొన్నారు.

# బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్



నేరేడుగొమ్ము, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువ శాతం ఉన్న దేవరకొండ ప్రాంతానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఎస్ఎల్‌బిసి పూర్తి కావాలన్నా బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గంలో గిరిజన తెగలకు చెందిన కోయ సామాజిక వర్గానికి చెందిన లంబాడి సామాజిక వర్గానికి చెందిన గిరిజనులు ఎక్కువ శాతం ఉన్నారు. కావున లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే బాలు నాయక్‌కి రాబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజా సేవకుడిగా పనిచేసి మాజీ ఎమ్మెల్యేగా నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన బాలునాయక్ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకుడిగా పని చే స్తున్నారు. ఆయన పేరు మీద ఎలాంటి ఆస్తులు లేవని నాయకుడంటే దేవరకొండ ఎమ్మెల్యే అని ఆయన అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

# 15న బీసీల మహా ధర్నాను జయప్రదం చేయాలి

వలిగొండ మేజర్ న్యూస్: ఈ నెల 15ర హైదరాబాదులోని ఇంద్ర పార్కులో నిర్వహించే బీసీల మహాధర్నాను జయప్రదం చేయాలని మంగళవారం మండల కే




ంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీల ఐక్యంగా ఉండి బీసీలకు చట్టబద్దత కల్పించాలని అసెంబ్లీలో కులగణన ఏర్పాటు బిల్లుకు ఆమోదం తెలపాలని బీసీలు విధి విధానాల కోసం ప్రత్యేక నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని బీసలకు చట్టబద్దత కల్పించాలని ఈ బీసీల మహాధర్నాలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అటికం లక్ష్మి నారాయణ గౌడ్, జిల్లా నాయకులు డేగల పాండు యాదవ్, రాచకొండ కృష్ణ యాదవ్, కొత్త రామ చందర్, చిరంజీవి, అశోక్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్‌గూడ ఆధ్వర్యంలో ఉచిత ప్రాథమిక కంటి పరీక్షలు



వలిగొండ మేజర్ న్యూస్: మండల పరిధిలోని దుప్పలపల్లి గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ (శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్) జిల్లా అంతత్వ నివారణ సంస్థ వారి ఆధ్వర్యంలో కంప్యూటర్‌చే ఉచిత ప్రాథమిక కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపుగా వందమంది హాజరు కావడం జరిగింది. ఈ శిభిరంలో 15 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించడం జరిగింది. వీరికి త్వరలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని కార్యంపు నిర్వాహకులు డాక్టర్ తవుటం ఉమామహేశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శ్రీకళ, కోఆర్డినేటర్ బాలరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. శ్రీనివాస్, కారోపల్ నీల రాజు, గ్రామ పెద్దలు గోపి, పాశం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# సుంకర చంద్రయ్య మృతి భాధాకరం

## మానవ హక్కుల సంఘం రాష్ట్ర మాజీ ఛైర్మన్ జస్టీస్ జి.చంద్రయ్య

మునగాల,మేజర్‌న్యూస్:సుంకర చంద్రయ్య మృతి భాధాకరం అని మానవ హక్కుల సంఘం రాష్ట్ర మాజీ ఛైర్మన్ జస్టీస్ జి చంద్రయ్య అన్నారు.మండలం లోని విజయ రాఘవాపురం లో గ్రామనికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయ వాది సుంకర చంద్రయ్య దశ దిన ఖర్మ లో నివాళులు అర్పించి మాట్లాడారు.న్యాయ వాద వృత్తి పట్ల అంకత భావం తో పని చేసిన వ్యక్తి చంద్రయ్య అని ఆయన సేవలను స్మరించారు.ఈకార్యక్రమం లో గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు కల్నల్ సుంకర శ్రీనివాసరావు,కంకణాల మధు,సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు,చంద్రా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రేగు సిద్దులు

రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల సీనియర్ జర్నలిస్టు తిప్పారం కనకయ్య తల్లి ఇటీవల మృతి చెందగా మంగళవారం రాజాపేట పట్టణానికి చెందిర బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రేగు సిద్దులు వారి కుటుంబ సభ్యులను పరమార్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూపల్లి ప్రవీణ్ కుమార్, జర్నలిస్టు హిమ్మత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యంగం నిర్ధేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృాఎష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న కారణంగా నేడు ప్రజలలో ఆకలి, అశాంతి పెరిగిపోతున్నాయి. ప్రజల ఆలోచనలను ఆవైపు నుంచి మళ్లించకుంటే వాళ్ళు తిరగబడడం ఖాయం. అప్పుడు మొదటికే మోసమొస్తుంది. ప్రజల ఆలోచనలను మొద్దుబార్చేందకు, దారితప్పించేందు మూఢత్వమే మేలైన మార్గం. అందుకే ఆ మార్గాన్ని ఎంచుకున్నారు.

అవును! ఇదంతా ఎవరో ప్రజ్ఞాసింగ్ లాంటి కొందరు వ్యక్తులు చేస్తున్న నేరం కాదు. ఇదొక వ్యవస్థీకృాఎత నేరం. చాలా పద్ధతిగా, పకడ్బందీగా, జాగ్రత్తగా, సంస్థాగతంగా చేస్తున్న వ్యవస్థీకృాఎతం నేరం. ఇందులో ప్రజ్ఞా సింగ్ లాంటి వాళ్ళు తెరముందటి పాత్రధారులు. ఇలాంటి సుశిక్షుతులైన పాత్రధారులు ఇప్పుడు మన దేశంలో తెరముందు, వెనుక లక్షల మంది ఉన్నారు. వీరి చేతుల్లోనే ప్రజలల్లో శాస్త్రీయ, హేతువాద భావజాలన్ని పెంచి, వారిముందు వెలుగు దారులు పరవాలని ప్రయత్నిస్తున్న కల్బుర్గీ, దబోద్కర్ లాంటి మానవతా మూర్తులు దారుణంగా చంపబడుతున్నారు.

శాస్త్రీయతకు, హేతువుకు తమ భావజాలం చుక్కెదురని, ప్రజలు మూఢత్వాన్ని వీడితే తాము మనుగడ సాగించడం అసాధ్యమనీ కమలనాథులకు, వారి సోదరులైన సంఘ్ పరివార్ శక్తులకూ మాబాగా తెలుసు. కాబట్టే, అనుక్షణం ప్రజలను మూఢత్వంలో ముంచేందుకు ప్రయత్నిస్తున్నారు. వీరిని ఎదుర్కోకుంటే, ప్రజలనుంచి వీరిని వేరు చేయకుంటే ఈ దేశం చీకటి యుగంలోకి తిరిగి పయనిచడం తథ్యం. ఈ నేపథ్యంలో ఈ ప్రజా వ్యతిరేక శక్తులను ప్రతి చోట, ప్రతిఘటించడం ప్రగతిశీల శాస్త్రీయ శక్తుల కర్తవ్యం.

# ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకక్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు పూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృాఎష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.

# కెవిపియస్ కరపత్రం ఆవిష్కరణ చేసిన పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సమాజంలో అట్టడుగున ఉన్న నిమ్న జాతులు సమగ్ర అభివృద్ధి చెందాలంటే సమాజంలో వస్తున్న మార్పులను అందుకోవాల్సిన అవసరం ఉందని దానికోసమే విజ్ఞాన తరగతులు ఈ నెల 26, 27న నిర్వహిస్తున్నట్టు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవనంలో నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. దళిత, గిరిజనులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాలు బడ్జెట్ కేటాయింపులు లేక అభివృద్ధి కొంటుపడిందని అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సరైన వసతులు లేక పక్కా భవనాలు లేవు. గ్రామాలలో దళితవాడల అభివృద్ధి ఆమడ దూరంలోనే మిగిలిపోయిందని అన్నారు. వేగంగా ప్రైవేట్ రంగం విస్తరిస్తుందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాల్సిన పరిస్థితి అవసరమనే తెలిపారు. దళిత గిరిజన సమస్యలపై సమగ్రంగా చర్చించుటకు రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 200 మంది కెవిపిఎస్ కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. విజ్ఞాన తరగతుల వలన భవిష్యత్తులో తీసుకోవలసిన ఉద్యమాలు పోరాటాలు సంక్షేమంపై దృష్టి పెట్టడానికి కార్యాచరణా రూపొందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శిలు గాదె నరసింహ, బొల్లు రవీందర్, పుచ్చకాయల నర్సిరెడ్డి, నాయకులు కట్ట శ్రావణ్ కుమార్, శివ, శ్రీనివాస్, సైదులు, మోహన్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వంట కార్మికులకు గౌరవ వేతనం రూ॥10వేలు ఇవ్వాలి

**– ఎండీ ఇమ్రాన్**

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ బడులలో వంట కార్మికులుగా పని చేస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనంగా రూ॥10వేలను ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓండీ ఇమ్రాన్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి ఆధ్వర్యంలో కార్మికులతో కలసి కలెక్టరేట్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించి కార్యలయంలోని ఏఓ జగన్‌కు, డీఈఓ కార్యలయంలోని ఏడి ప్రశాంత్‌రెడ్డికి వినతి పత్రాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎండీ ఇమ్రాన్ మాటలాడుతు ఇటీవల రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ తన మ్యానిఫేస్టోలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు,రూ॥10వేల గౌరవ వేతనం ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని కోరారు. కార్మికులను తొలగించరాదని,ప్రమాధ బీమ వర్తింప చేయాలని,ఉదోయగ విరమణ కింద రూ॥5లక్షలు ఇవ్వాలని,వీరిని నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ,పిల్లలకు పౌష్టికాహరంతో పాటు కూడ గుడ్డు ఇవ్వాలని కోఆరు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,కార్మికులు జిల్లా అధ్యక్షులు బాగుల వసంత,ముంతాజ్ బేగం,సంధ్య,నిర్మాల,వాణి తదితరులు పాల్గోన్నారు.



# ఫోటోగ్రాఫర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై నిన్న జరిగిన దాడిని ఖండిస్తూ యదగిరిగుట్ట మండల ఫోటో వీడియో అసోసియేషన్ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కాంధోజు రవికిరణ్ చారి మండల కోశాధికారీ మల్గా గణేష్, జిల్లా కోశాధికారీ, తాళ్లపల్లి కుమారస్వామి, నరేష్ నర్సిమాచారీ, సత్యం,శ్రీను, సంతోష్, శివ, రాజు, సాయి పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన వట్టికోటి అంజమ్మ ఆనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి తన వంతుగా రూ.5000 ఆర్థిక సహాయంను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి ద్వారా పంపించగా అట్టి నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేసి అంజమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుబ్బ ప్రభాకర్, రేవెల్లి సైదులు, రేవెల్లి మల్లేష్, శ్రీను, సైదులు, శంకరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

### వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

# పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్




చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గుడి తండా గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వదించారు. పూజ అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మహేష్, మల్లారెడ్డిపల్లి ఎంపీటీసీ చందు నాయక్, మాజీ ఎంపిటిసి వెంకటయ్య గౌడ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ తదితరులు ఉన్నారు.

### గృహజ్యోతి పథకంలో ఉచిత కరెంట్‌కు

# ఎంపిడిఓ ఆఫీస్‌లో నమోదు చేసుకోవాలి

కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని గ్రామ ప్రజలు గ్రామాలలో గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు (జీరో బిల్లు) రాని వారు ఎవరైనా ఉంటే మీ యొక్క ఆధార్ కార్డుచ రేషన్ కార్డు, కరెంటు బిల్ పేపర్, ప్రజా పాలన రశీదు జీరాక్సులను కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని వైస్‌ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు మండల ప్రజలను కోరారు.



# బెస్ట్ అవలేబెల్ పేద విద్యార్థులకు వరం

### రాజ్ కుమార్ రాజ్యలక్ష్మి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1వ తరగతి, 5వ తరగతి ఎస్సి విద్యార్థిని, విద్యార్థులను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా ఎంపిక చేశారు. మంగళవారం నల్గొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో జిల్లా రెవిన్యూ అధికారి రాజ్య లక్ష్మి డ్రా తీసి బెస్ట్ అవైలబుల్ పథకానికి విద్యార్థిని విద్యార్థుల ఎంపిక ను ప్రారంభించారు. ఈ పథకానికి 134 మంది విద్యార్థిని విద్యార్థులను ఒకటవ తరగతి కి ఎంపిక చేయగా, మరొక 20 మంది విద్యార్థిని, విద్యార్థులను అధనంగా ఎంపిక చేశారు. అలాగే 137 మంది విద్యార్థిని విద్యార్థులను 5వ తరగతికి ఎంపిక చేశారు. 5 వ తరగతిలో సైతం మరొక 20 మందిని అదనంగా ఎంపిక చేయడం జరిగింది. ఎవరైనా నిర్దిష్ట సమయంలో జాయిన్ కానీ ఎడల అదనంగా ఎంపిక చేసిన 20 మంది నుండి ఆ సీట్లని నింపుతారు. డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మితో పాటు, గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి రమేష్ తదితరులు ఉన్నారు.

# నేడు పెర్కకొండారంకు ఎమ్మెల్యే రాక


శాలిగౌరారం మేజర్ న్యూస్ః బడిబాట కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ బుధవారం మండలంలోని పెర్కకొండారం రానున్నట్లు మండల విద్యాధికారి ఎం. నాగయ్య ఒక ప్రకటణలో తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, విద్యార్థులకు అందిచనున్నట్లు తెలిపారు.

# వాయు పుత్రునికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్ర పాలకుడు వాయు పుత్రునికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసా గాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల వాయు పుత్రునికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో వాయు పుత్రునికి ఆకు పూజ నిర్వహించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 37,96,361.

# జాతీయ బంగారు నంది అవార్డును అందుకున్న జెల్ల పరమేష్ గౌడ్



రాజపేట మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని బేగంపేట గ్రామానికి చెందిన సామాజిక వేత్త, పేదలకు నిరంతరం సేవలు అందిస్తున్న జెల్ల పరమేష్ గౌడ్‌కు జి.సి.ఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు జాతీయ బంగారు నంది అవార్డును మరియు ప్రశంసా పత్రంను ఇచ్చి ఘనంగా సత్కరించారు. మంగళవారం హైద్రాబాద్ లోని రవీంద్రభారతీలో ఏర్పాటే చేసిన ప్రత్యేక అభినందన సత్కార సమావేశంలో ఆ సంస్థ జాతీయ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వి.ఆర్ శ్రీనివాసరాజు చేతుల మీదగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటలాడుతు అందరికి ఆదర్శంగా ఉండాలని, జెల్ల పరమేష్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా రాజపేట మండల జర్నలిస్టు అసోసియోషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్‌తో పాటు అన్ని పార్టీల నాయకులు జెల్ల పరమేష్ గౌడ్‌ను అభినందించారు.

# బెస్ట్ అవేలేబల్ స్కీమ్‌లో దళితులకు ప్రాధాన్యత కల్పించాలి : డిఎస్పీ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్క్రీం కింద ప్రతి సంవత్సరం దళిత గిరిజన విద్యార్థులకు ఒకటి, ఐదవ తరగతిలో ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వం ఫీజులు కట్టి ఉన్నత చదువులు చదివిస్తున్నది. కానీ నల్లగొండ పట్టణంలో ముఖ్యమైన పాఠశాలలు దళిత గిరిజన విద్యార్థులను నిరాకరిస్తున్నారు. ఐ.ఐ.టి తప్పకుండా ప్రాధాన్యత ఇచ్చి ఈ స్కీమ్లో చేర్చాలి ఐ.ఐ.టి , డ్రెస్సులు, బుక్స్ పేరు మీద విద్యార్థుల తల్లిదండ్రులను వాళ్లు బాగా ఇబ్బంది పెడుతున్నారు. అధిక ఫీజులు కట్టమని గత సంవత్సరం ఇబ్బంది పెట్టారు. దీని మీద జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టాలి. లిటిల్ ఫ్లవర్ స్కూల్ గత సంవత్సరం ఈ స్కీం కింద విద్యార్థులను చేర్చుకున్నది, కానీ నేడు నిరాకరిస్తూ లెటర్ ఎస్సీ వెల్ఫేర్ అధికారికి రాసి ఇచ్చినది. ఇది అత్యంత అన్యాయం ప్రభుత్వ వసతులు ప్రభుత్వ రాయితీలు పొందుతున్న పాఠశాలలు నిరుపేద విద్యార్థులకు చదువులు నేర్పించడానికి నిరాకరించడం తమరు పరిశీలించవలసిన విషయం. విద్యాహక్కు చట్టం ప్రకారంగా 25% దళిత, గిరిజన, బీసీ విద్యార్థులకు ఉచితంగా సీట్లు కేటాయించి చదువు అందించాలని ఉన్నది. అయినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంతో నిరాకరిస్తున్నది. నల్లగొండ పట్టణంలోని సెయింట్ ఆల్ఫన్సెస్, లిటిల్ ఫ్లవర్, నల్లగొండ పబ్లిక్ స్కూల్, ఎం వి ఆర్, ఎస్ పి ఆర్, మౌంట్ లిటర, ఏకలవ్య, లాంటి స్కూళ్లలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ అమలు చేయవలసిన అవసరం ఉంది. దళిత గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత చదువుల కొరకు ముఖ్యమైన పాఠశాలలో ప్రవేశాలు కల్పించుటకు చర్యలు తీసుకోగలరని కోరుతున్నాము.

# మానవత్వం చాటుకున్న పింగల్ అన్న సేవాదల్ సభ్యులు




బీబీనగర్, మేజర్,న్యూస్ ః డయాలసిస్ పేషెంట్‌కు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు పింగల్ అన్న సేవాదల్ సభ్యులు. మండలపరిధి రంగాపురానికి చెందిన కావాలి నరసింహ కుమారుడు కావాలి ప్రవీణ్ కొంత కాలంగా కిడ్నీల సమస్యతో అనారోగ్యానికి గురై కిడ్నీలు పూర్తిగా పాడైపోవడంతో రోజు విడిచి రోజు డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారిది నిరుపేద కుటుంబానికి చెందడం,రెక్కాడితేగాని డొక్కాడని స్థితిలో ఉండటం రోజు మందులు కొనలేని దీనావస్థలో ఉన్న విషయం పింగల్ అన్న సేవాదల్ ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్ దృష్టికి తీసుకపోగా వెంటనే స్పందించిన పింగల్ అన్న సేవాదల్ సభ్యులు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రవీన్ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎండి మోయిన్ మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో ప్రవీణ్ కిడ్నీలు ఫెయిల్ అయి చివరి దశకు చేరుకోవడం బాధాకరం అన్నారు. దాతలు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబానికి ఆర్థిన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్, సభ్యులు తంగళ్లపల్లి రవి, కాసుల అజయ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న సిద్దిపేట జిల్లా ఐ.వి.ఎఫ్ నాయకులు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం కైలాసపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆశ్రమ నిర్వాహకులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎన్.సి.సంతోష్ కుమార్, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు తోట బిక్షపతి, సామా శ్రీధర్ దంపతులు, గజ్వేల్ ప్రజ్ఞపూర్ ఐవిఎఫ్ పట్టణ అధ్యక్షులు కైలాస ప్రభాకర్, ఐ.వి.ఎఫ్ యువజన కమిటీ అధ్యక్షులు కొమరవెల్లి శ్రావణ్ కుమార్, హైవే పట్టణ కోశాధికారి బ్రాహ్మణపల్లి బిక్షపతి, యువజన విభాగం జిల్లా నాయకులు ఉత్తునూరి సంపత్ కుమార్, నల్గొండ జిల్లా ఐపీఎఫ్ నాయకులు సామ శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఐవీఎఫ్ కార్యవర్గ ప్రమాణస్వీకారం పూర్తయిందని అట్టి కార్యవర్గ సభ్యులు ఆచితూచి ఎన్నుకొని వారి వారి శ్రమకు వారి విజ్ఞానానికి తగ్గట్టుగా పదవులను ఇవ్వడం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎన్సీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలు కార్యక్రమంలో పాల్గొన్న మాకు నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించడం ఐవిఎఫ్ అంటే ఉప్పల శీనన్నగా ఉప్పల శీనన్న అంటే ఐవీఎఫ్‌గా ఆర్యవైశ్యులు భావించుకుంటున్నారని ధార్మికవేత్తగా ఆధ్యాత్మికవేత్తగా ఎందరో భక్తులను ముక్తి మార్గంగా మలిచేందుకు కృషి చేస్తున్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్గా పదవి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఇంత మంచి పదవిని డాక్టర్ అంజయ్య స్వామిని నియమించడం పదవికి తగ్గట్టుగా అంజయ్య స్వామి తన కర్తవ్యం నిర్వర్తించడం చాలా గొప్ప నిర్ణయం అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కమిటీనితో పాటు రాష్ట్ర చైర్మన్గా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని నియమించడం పట్ల రాష్ట్ర శ్రీనివాస్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. యువ నాయకులు బ్రాహ్మణపల్లి బిక్షపతి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో గత మూడు దశాబ్దాలుగా దేవాలయంలో నిత్య పూజ కంకర్యాలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు రేణుక ఎల్లమ్మ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు. పూజ కార్యక్రమాలకు హాజరైన భక్తులకు సిద్దిపేట జిల్లా ఐ.వి.ఎఫ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సిద్దిపేట జిల్లా ఐ.వి.ఎఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ బి. ఈ , బి. టెక్ ప్రోగ్రామ్లలో అకడమిక్ ఎక్సలెన్స్‌లో దరఖాస్తుల ఆహ్వానం

THAPAR INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY (Deemed to be University)

సోమాజిగూడ/మేజర్ న్యూస్: థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (డీమ్డ్ యూనివర్సిటీ) తన బీఈ/బీటెక్ అడ్మిషన్స్ 2024 కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. జే. ఈ . ఈ. మెయిన్ 2024 యొక్క ఆల్ ఇండియా ర్యాంక్ మరియు గ్రేడ్ 12 పి .సి.ఎం మెరిట్లను పరిగణనలోకి తీసుకుని అడ్మిషన్లు ఇవ్వబడతాయి. లాటరల్ ఎంట్రీ అడ్మిషన్ను డిప్లొమా హోల్డర్లు 10వ తరగతి తర్వాత మూడేళ్ల వ్యవధితో లేదా గ్రేడ్ 12వ తరగతి తర్వాత రెండేళ్ల డిప్లొమాతో కనీసం 60% (/ కోసం 55%) పొందగలరు. ఈ సంస్థ వివిధ శాఖలలో 3,000 కంటే ఎక్కువ సీట్లను అందిస్తుంది. ఆరు దశాబ్దాలకు పైగా పరిశోధనా నైపుణ్యంతో మరియు భారతదేశంలోని ప్రధాన ఇంజనీరింగ్ సంస్థలలో (నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్) 20వ స్థానంలో ఉంది, టి. ఐ . ఈ.టి అనేది ఇంజనీరింగ్కు ప్రధాన మరియు ఇష్టపడే గమ్యస్థానం. అకడమిక్ ఎక్సలెన్స్ కోరుకునే ఆశావాదులు. టి.ఐ.ఈ.టి అకడమిక్ వ్యత్యాసానికి బలమైన అంకితభావాన్ని కలిగి ఉంది, అర్హత ఉన్న విద్యార్థులకు మెరిట్ మరియు మీన్స్ స్కాలర్షిప్ల ద్వారా గణనీయమైన మద్దతును అందిస్తోంది. గత సంవత్సరం, ఈ మద్దతు కంటే ఎక్కువ మొత్తంలో అనువదించబడింది, ఉన్నత విద్య కలలను అభ్యసిస్తున్న వ్యక్తులకు మరింత సాధికారతను అందించింది. అంతేకాకుండా, ఇంటర్నేషనల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ ట్రినిటీ కాలేజ్ డబ్లిన్ వంటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత పార్ట్నర్ యూనివర్సిటీలకు విద్యార్థులు సజావుగా మారడానికి అవకాశాన్ని అందిస్తుంది. , యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్లాండ్, వర్జీనియా టెక్, టెల్-అవివ్ యూనివర్సిటీ మరియు యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్.థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ పద్మకుమార్ నాయర్, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ యొక్క పరివర్తన స్వభావాన్ని ఎత్తిచూపారు మరియు మన చుట్టూ ఉన్న ఎప్పటికప్పుడు మారుతున్న, డైనమిక్ ప్రపంచానికి అనుగుణంగా ఉండే కీలక పాత్రను నొక్కి చెప్పారు. విద్య అనేది తనను తాను తెలుసుకోవడం, మేధో నమ్రతను సాధించడం మరియు చివరికి అకడమిక్ ఎక్సలెన్స్ ప్రయాణంలో ప్రవేశించడం ద్వారా జీవితానికి సన్నద్ధత అని అర్థం చేసుకోవడానికి అతను విద్యార్థులను ప్రోత్సహిస్తాడు.

## డా. సాయి సుధాను అభినందించిన ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్ఫుషన్ మెడిసిన్ డిపార్టుమెంట్‌లో సీనియర్ రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డా. సాయి సుధా ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడాలోని జై పీ ఆసుపత్రిలో జరిగిన "నేషన్ ఇమ్యూనోహెమాటోలోజీ వెట్ వర్క్ షాప్ అండ్ కాన్ఫరెన్స్‌లో "బీట్ ద ఏగ్జామ్ ఇమ్యూనోహెమాటోలాజీ సీరిస్-3లో వర్క్ షాప్‌లో నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో డా. సాయి సుధా తన ప్రతిభను కనబర్చి, మొదటి బహుమతిని సాధించడమేగాక,వైవా పోటీలోకూడ మూడవ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా డా. సాయి సుధాను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. నాగేందర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లాడుతూ డా. సాయి సుధా నోయిడాలో జరిగిన వర్క్ షాప్‌లో క్విజ్,వైవా కార్యక్రమంలో పాల్గొని తన ప్రతిభను చాటిచెప్పి, మొదటి,మూడవ బహుమతులు అందుకుని,ఉస్మానియా ఆసుపత్రి పేరు,ప్రతిష్టలను నిలబెట్టడం ఎంతో ప్రశంసనీయమన్నారు.



## గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన సిసిఎస్ పోలీసులు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌ను తరచుగా బెదిరింపు కాల్స్ చేయడమేగాక, అతన్ని,కుటు ంబాన్ని ఖతం చేస్తామంటూ బెదిరిస్తున్న ఓ నిందితుడిని మంగళవారం నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి, అతడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... .చాంద్రాయణ్‌గు ట్టలోని ఫూల్‌బాగ్‌కు చెందిన మహ్మద్ యాసీన్ (40),దుబాయ్‌నుంచి తరచుగా ఏమ్మెల్యే రాజాసింగ్‌కు ఫోన్‌కాల్‌చేసి,దుర్భాషలాడడమేగాక, బెదిరిస్తున్నాడు. వి.ఓ.ఐ.పి. కాలింగ్ అప్లికేషన్‌ను ఉపయోగించి,యాధృచ్చిక నెంబర్లనుంచి బెదిరింపు కాల్స్ చేస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. అసెంబ్లీ ఏన్నికలలోపు ఏమ్మెల్యేను,అతని కుటుంబ సభ్యులందరిని చంపుతామంటూ బెదిరింపు కాల్స్ రావడంతో,ఏమ్మెల్యే టి. రాజాసింగ్ లిఖిత పూర్వకంగా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. తనను, తన కుటుంబ సభ్యులను చంపుతామని,యు.పి. సి.ఎం. యోగి ఆదిత్యనాథ్‌నుకూడ చంపేందుకు తగిన ప్లాన్ చేసినట్లు ,అసెంబ్లీ సాధారణ ఏన్నికల్లోపు తనను చంపుతామంటూ సెల్‌ఫోన్ 9664800063233 అనే నెంబర్‌ద్వారా బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఏమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌కు వస్తున్న బెదిరింపు కాల్స్ డేటాను పూర్తిగా సేకరించి వచ్చిన బెదిరింపు కాల్ నెం.ఐ.ఎం.ఈ.ఐ. నెం.8693290591 01611,ఐ.ఎం.ఈ.ఐ.2 నెం.8693290591 01603తోపాటు మొబైల్ నెం. 966546836395 ఉన్న సిమ్‌కార్డుతో ఒక వివో మొబైల్‌ద్వారా బెదిరిస్తున్నట్లు పోలీసు విచారణలో తేలిందని డి.సి.పి. పేర్కొన్నారు. బెదిరింపు కాల్స్ చేసిన నిందితుడు సౌదీ అరెబియాలో నివసిస్తున్నట్లు,గుర్తించి, తమ పోలీసులు ప్రత్యేకంగా అతన్ని భారతదేశానికి రప్పించేందుకు నిందితుడిమీద లుక్ అవుట్ నోటీస్ సర్క్యూలర్‌ను జారీ చేసి,భారతదేశానికి రప్పించేందుకు తమవంతు పోలీసులు పూర్తి కృషి చేయడం జరిగిందన్నారు. మంగళవారం నిందితుడు శంషాబాద్‌లోని ఏయిర్ పోర్టులో దిగినపుడు,సి.సి.ఎస్. పోలీసులు అతన్ని అరెస్టుచేసి, కోర్టులో హాజరుపరచడం జరిగిందని సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. ఈ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని,విచారణను శరవేగంగా ధర్యాప్తును చేపట్టి,ఏమ్మెల్యే రాజాసింగ్‌కు తర చుగా దుబాయ్‌నుంచి బెదిరింపు కాల్స్ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన సోషల్ మీడియా యూనిట్ సైబర్ క్రైమ్ ఏ.సి.పి. చాంద్ బాషా, ఏ.సి.పి. ఆర్.జి. శివ మారుతిల పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ కె. సైదులు నేతృత్వంలో ఎస్.ఐ. ప్రవీణ్‌రెడ్డి, పి.సి. ఎల్. తిరుమలేష్, బి. మణికంఠలు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రికి అంబులెన్స్‌ను వితరణ చేసిన మిధాని లిమిటెడ్ సంస్థ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రికి మిధాని లిమిటెడ్ సంస్థ అడ్వాన్స్‌డ్ కార్డిక్ లైఫ్ సపోర్ట్ (ఏ.సి.ఎల్ .ఎస్.)తో కూడిన ప్రత్యేక అంబులెన్స్‌ను మంగళవారం సి.ఎస్.ఆర్. చొరవతో మిధాని లిమిటెడ్ అనే సంస్థవారు ప్రత్యేకంగా రూపొందించిన అంబులెన్స్‌ను వితరణ చేసి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్‌కు అందజేశారు. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లా డుతూ ఈ అంబులెన్స్‌లో ప్రాణాలను కాపాడేందుకు కావల్సిన వైద్య పరికరాలన్ని ఇందులో అందుబాటులో ఉంటాయని, ప్రధానంగా ఆక్సిజన్, వెంటి లేటర్, డెఫిబ్రిల్లటర్,మానిటర్ తదితర అత్యవసర వైద్య పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరికరాలు ఉండడంతో, అత్యవసరంగా గుండె వ్యా.దితో బాధపడుతున్న రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలను అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిమీద,రోగులపట్ల ఎంతో మమకారం, మానవత్వాన్ని చాటిచెప్పిన మిధాని లిమిటెడ్ సంస్థకు తమ ఆసుపత్రి తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. బి. నాగేందర్ తెలిపారు.

## సాజెల్



ఎన్ వీ సాజెల్ రెండో తరగతి చదువుతుంది.వయస్సు ఆరేళ్లు.సాయికుమార్ శామిలి పేరెంట్స్.రవీంద్ర భారతిలో సాజెల్ సంప్రదాయ డాన్స్ తో అలరించింది.డాన్స్ టీచర్ నవ్య. **:ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్**

## 200మందికి మహానంది పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్‌అసోసియేషన్ ఫౌండర్ బుర్రాశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో మహానంది అవార్డులను ప్రదానం చేసారు సుమారు 200మందికి ఈ పురస్కారాలను అందించారు. డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బండ ప్రకాశ్(శాసన మండలి ఉపసభాపతి),హీరో సుమన్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. వివిధ మ్యారేజీ బ్యూరోలో విజయవంతమైన ఫలితాలు సాధించిన ప్రతిభావంతులకు ఈ పురస్కారాలను ప్రదానం చేసారు. భాగ్యలక్ష్మి గంగపుత్ర, పూస శివతేజ,చంద్రవతి, వెంకటస్వామి,ప్రమోద్,స్వప్న,మంజులాగౌడ్, సదానందం సునితాచారి, రవీంద్ర, రాజేశ్ గంగపుత్ర,జానకీబాయి తదితరులు పాల్గొన్నారు., **-ముషీరాబాద్/ రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## 'కావ్యసుధ'కు వట్టికోట ఆళ్వారు స్వామి పురస్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఆర్.హరిశంకర్ కలం పేరు కావ్యసుధ. తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగవిరమణ పొందారు. భాగ్యనగర సాహితీసమితి ప్రధానకార్య దర్శిగా సేవలు అందించారు. తీర్ధయాత్రలు, దేవాలయాల ప్రశస్థిపై వీరు నిరంతరం రచనలు చేస్తున్నారు.ఇది కావ్యసుధ ప్రత్యేకత.వట్టికోట ఆళ్వారు స్వామి పురస్కారాన్ని కామన్‌డయాస్ సంస్థనుండి వీరు అందుకోబోతున్నారు.వివిధ సాహితీ కళాసంస్థలనుంచి ఎన్నో బహుతులను పొందారు.పరహితం అభిమతంగా గతం కంటే వర్తమానమే చరిత్ర అని కావ్యసుధ విశ్వశిస్తారు.సాహితీశిరోమణి,ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్ తదితర బిరుదలను ఆయన పొందారు.

## నివాళి

గణేష్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బట్ట మల్లికార్జునరావు(64) అకాల మృతిపై కవి బాలగంగాధరయ్య, కాలనీ వాసులు నివాళులు అర్పించారు.తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం పాటుపడిన మానవతావాది మల్లికార్జునరావు అని వారు మల్లికార్జునరావు సేవలను గుర్తుచేసుకున్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



కేంద్ర హోమర్ శాఖ సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్ ని ఢిల్లీ లొ ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. గౌతమ్ రావు, జుబ్లీహిల్స్ బీజేపీ నాయకులు లంకల దీపక్ రెడ్డి, అట్లూరి రామకృాఎష్ణ, ప్రేమ్ కుమార్, కే.గంగరాజు, తాత రవి తదితరులు. **మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

# రక్త దానం - మహాదానం

- భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరం
- కేన్సర్ బారిన పడే అవకాశాల్ని తగ్గించే రక్తదానం
- తలసీమియా వ్యాధిగ్రస్తులకు చేయూత
- ప్రతి 3 నెలలకు మగవారు, ప్రతి 4 నెలలకు మహిళలు రక్తదానం చెయ్యవచ్చు.
- ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.
- (జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవం )

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఒక మనిషి జీవితాన్ని కాపాడటమంటే మొత్తం మానవాళి నే కాపాడినట్లు అని మన పెద్దలు చెప్పారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మనం చేసే రక్తదానమే. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన వారు సాక్షాత్తు భగవంతుడితో సమానం. ప్రమాదాలలో తీవ్ర గాయాలపాలైన వారికి అవసరమైన రక్తం ఎక్కించడం ద్వారా ప్రాణాలు నిలుస్తున్నాయి. కొన్ని రకాల వ్యాధుల బారిన పడిన వారికి తరుచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అవసరమైన సమయంలో ఆరోగ్యవంతులు ఇచ్చే రక్తం విలువ వెలకట్టలేనిది. ఎవరైనా నిజాయితీగా రక్తదానం చేయాలి. ఎందుకంటే రక్తదానం చేసేవారిలో ఉన్న కొన్ని రకాల జబ్బులు వారికి తెలియకుండానే ఇతరులకు సంక్రమించే అవకాశం ఉంది. అనారోగ్యం తో బాధపడేవారు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు.

**ఎందుకు రక్త దానం చేయాలి..?** రక్తానికి మరొక ప్రత్యామ్నాయం లేదు. భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరం ఉంది. మనం ఒక్కసారి రక్తం ఇస్తే అది ముగ్గురికి ఉపయోగ పడుతుంది. ముగ్గురికి ఎలా ఉపయోగ పడుతుంది అని సందేహం వస్తుందా..? మనం దానం చేసిన రక్తాన్ని 3 రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా మరియు ప్లేట్లెట్స్ ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు.

**రక్తదానం వల్ల కలిగే లాభాలు:** 1. రక్తదానం చేసేవారికి తమ సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం దొరుకుతుంది

2. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబందించిన రోగాలు వచ్చే అవకాశం తగ్గుతుంది. ఎందుకంటే తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తి అయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉంటుంది. 3. రక్తదానం కేన్సర్ రోగం బారిన పడే అవకాశాల్ని తగ్గిస్తుంది. 4. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబందించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమను తాము ఆరోగ్యవంతునిగా ఉంచుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం దొరుకుతుంది. 5. రక్తదానం చేయడం వల్ల మన శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దింతో బరువు పెరిగే ప్రమాదం నుంచి మనం తప్పించుకోవచ్చు. రక్తదానం చేసే ప్రక్రియ... రక్తదానం చేస్తే ఎలాంటి వ్యాధులు సంభవించవు. రక్తదానం చేయడం ద్వారా నీరసం, అలసట ఉండవు. ప్రతి మానవుడి శరీరంలో 5 నుంచి 6 లీటర్ల రక్తం ఉంటుంది. ప్రతిసారి 250 మిల్లీ లీటర్ల రక్తం దానం చేయవచ్చు. శరీరంలో గల మొత్తం రక్తంలో నుంచి 8 శాతం రక్తమే దానం చేయబడుతుంది. ఈ రక్తాన్ని శరీరంలోని నిలువల నుంచి తిరిగి సమకూర్చుకుంటుంది. రక్తదానం చేయడానికి 5 నుంచి 7 నిముషాల సమయం పడుతుంది. రక్తం తీసుకునే సమయంలో ఎలాంటి నొప్పి ఉండదు. రక్తదానం చేసిన తర్వాత కనీసం 10 నిమిషాలపాటు విశ్రాంతి తీసుకొని, ఆ తర్వాత సాధారణ పనులు చేసుకోగలుగుతారు. రక్తదానం చేసిన తర్వాత 24 గంటల నుంచి 76 గంటల లోపు రక్త ప్రసరణ పూర్తిస్థాయికి చేరుకుంటుంది. ప్రతి సంవత్సరం మూడు నెలలకు ఒకసారి చొప్పున నాలుగుసార్లు రక్తదానం చేయవచ్చు. 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సున్న స్త్రీ, పురుషులందరూ రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేయాలనుకునేవారి శరీరవు బరువు కనీసం 45 కిలోగ్రాములు ఉండాలి. రక్తదానం చేయాలనుకునే వారిలో (హెచ్.బి) కనీసం 12.5 గ్రాములు గా ఉండాలి. రక్తపోటు సాధారణ స్థితిలో అంటే 120/80 ఉండాలి. మన శరీరంలో దాదావు 5 వేల లీటర్ల రక్తం ఉంటుంది. రక్తదానం కేవలం 350 మిల్లీలీటర్ల రక్తమే తీసుకుంటారు. మూడు నెలలకు ఒకసారి నిస్సందేహంగా రక్తదానం చేయవచ్చు. 1930లో ఈ అంశంలో కార్లాండ్ నోబుల్ పురస్కారం కూడా లభించింది. డాక్టర్ కార్ల్ ల్యాండ్ స్టినేర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన రక్తదాతల దినోత్సవంగా జరువుకుంటున్నారు. శరీరంలో రక్తం ఉండాల్సిన పరిమాణం కంటే తక్కువగా ఉన్నా ప్రమాదమే. భారతదేశ జనాభాలో ఒక శాతం వారికి రక్తం అవసరం ఉండగా, ప్రస్తుతానికి దేశంలో వివిధ సంస్థలు సేకరిస్తున్న రక్తం 0.8 శాతం మాత్రమే అందుబాటులో ఉంటుందని సమాచారం. విధివంచితులు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. ఈ రోజుల్లో రక్త దానం చేస్తామని ముందుకొచ్చేవారి సంఖ్య తగ్గుతోంది. జనాభాలో నూరింట అయిదుగురు మాత్రమే రక్త దానం చేస్తామని



ముందుకి వస్తున్నారు. ఇలా సరఫరా ఒక పక్క తగ్గిపోతూ ఉంటే మరొక పక్క నుండి వృాఎద్ధుల జనాభా పెరుగుతోంది. రక్త దానం పుచ్చుకునే వారిలో ఎక్కవ భాగం వయ్సు మళ్ళిన వారే.కనుక రక్తానికి ఎద్దడి రోజులు వస్తున్నాయి.

**సేకరించిన రక్తాన్ని ఏం చేస్తారు...** ఆసుపత్రుల లో, వివిధ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం గడ్డ కట్టకుండా దానిలో యాంటికోయాగ్యూలెంట్ ద్రవాలను కలపబడతాయి. ఆ రక్తాన్ని ఇతరులకు ఎక్కించినవుడు దాని ద్వారా వ్యాధులు ఏవైనా సంక్రమించే ప్రమాదం ఉందేమో తెలుసుకోవడానికి అవసరమైన పరీక్షలను చేపట్టడం జరుగుతుంది. రక్తాన్ని 30 నుంచి 35 రోజులపాటు నిలువ చేసే అవకాశం ఉంటుంది. ఎర్ర రక్తకణాల ప్లేట్లెట్స్ ఇతర భాగాలుగా నిలువ చేస్తారు. సేకరించిన రక్తాన్ని ముందుగా తలసీమియా వ్యాధిగ్రస్తులకు ఎక్కించేందుకు ఉపయోగిస్తారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు 21 రోజులకు ఒకసారి రక్తం అవసరం ఉంటుంది.

సేకరించిన రక్తాన్ని 5 రోజుల్లోవు ఈ వ్యాధిగ్రస్తులకు ఎక్కించాల్సి ఉంటుంది. . ప్రతిరోజు పలు వైద్యశాలల్లో 20 నుంచి 35 మంది వరకు తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్త మార్పిడి జరుగుతుంది. సేకరించిన రక్తం జీవితకాలం 35 రోజులు, అంతలోపే తప్పనిసరిగా వాడుకోవాలి. సేకరించిన రక్తాన్ని బ్లడ్ స్టోరేజీ కేంద్రాలు, బ్లడ్బ్యాంకులలో భద్రపరచడం జరుగుతుంది. 20 రోజులు దాటిన తర్వాత ఈ రక్తాన్ని హైదరాబాద్లోని గాంధీ దవాఖాన, మెటర్నిటీ హాస్పిటల్కు పంపిస్తారు.


**రక్తంలో ఏముంటాయి? ..** రక్తంలో ఎర్ర రక్తకణాలు 40 నుంచి 45 శాతం వరకు ఉంటుండగా తెల్లరక్త కణాలు వ్యాధులు రాకుండా శరీరాన్ని రక్షిస్తుంటాయి. రక్తంలో ద్రవ రూపంగా ఉండేది ప్లాస్మా, ప్లాస్మా 55 నుంచి 65 శాతం వరకు రక్తంలో ఉంటుంది. దీనిలో 92 శాతం నీరు, 7 శాతం ప్రొటీల్లు, ఒక శాతం ఖనిజాలు ఉంటాయి. రక్తం నుంచి వేరుచేసిన తర్వాత దీన్ని ఘనీభవించి ఒక సంవత్సరకాలం పాటు నిలువ ఉంచవచ్చు. ప్లేట్లెట్స్కు ఏ రంగు ఉండదు. వీటి పరిమాణం తగ్గితే రక్తస్రవం ఆపడం కష్టమని చెప్పవచ్చు. రక్తంలో గడ్డకట్టించే స్వభావం క్రయోప్రెసిఫిటెడ్ ఉంటుంది. రక్తం గడ్డకట్టని వ్యాధి ఉన్న వారికి వీటిని ఎక్కిస్తారు.

**ఏ పరిస్థితులలో చేయకూడదు..?** గర్భవతిగా ఉన్న సమయంలోనే, పసిపిల్లలకు పాలిస్తున్న కాలంలో నూ రక్తదానం చేయవద్దు. పెద్దాపరేషన్ చేయించుకున్న ఆరునెలల వరకు, చిన్నచిన్న శస్త్ర చికిత్సలు అయితే మూడు నెలల వరకు రక్తదానం చేయవద్దు. పచ్చకామెర్లకు చికిత్స చేయించుకున్న తర్వాత ఒక సంవత్సరం కాలం లోవు రక్తదానం చేయకపోవడం మంచింది. లైంగిక వ్యాధులు/హెచ్ఐవీ వ్యాధులకు గురైనవారు రక్తదానం చేయకూడదు. రుతు సమయంలో స్త్రీ లు రక్తదానం చేయవద్దు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తదానం చేయకపోడం మంచింది. స్టెరాయిడ్లు, హార్మోన్లకు సంబంధించిన ఔషధాలు వాడే సమయంలోనూ, మత్తు మందులు వాడేవారు, ఎక్కువ మంది స్త్రీ /పురుషులతో సంబంధాలు కలిగిన వారు రక్తదానం చేయవద్దు. తప్పనిసరి పరిస్థితుల్లో రక్తదానం చేయడం లేక ప్రలోభాలకు లోనై రక్తదానం చేయడం మంచి పద్ధతి కాదు. దానివలన ఒక్కోసారి సురక్షితమైన రక్తం లభించకపోవచ్చు. మనస్ఫూర్తిగా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిజాయితీగా పరోపకారార్థం చేసే రక్తదానమే స్వచ్ఛంద రక్తదానం.

**రక్తదాతలకు ప్రోత్సాహం ;** రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, నిత్యం రక్తదానం చేసిన వారికీ ప్రభుత్వం తో పాటు పలు సేవ సంస్థలు అవార్డులు అందజేస్తున్నాయి. ఇలాంటి గుర్తింపు ద్వారా మరింతమంది రక్తదానం కి ఉత్సాహం చూవుతున్నారు.

సామాజిక మాధ్యమాల్లో ప్రచారంరక్త దానం పై నేడు సామాజిక మాధ్యమాల్లో విస్తుత ప్రచారం సాగుతుంది. అనేక మంది బ్లడ్ డోనార్స్ గ్రూప్స్ రూపొందించి అవసరమయ్యే వారికి సకాలం లో రక్తం అందించడానికి ఎన్నో గ్రూవులు సంస్థలు కృాఎషి చేస్తున్నాయి. ఎవ్వరి రక్తం కావాలో వాట్సాప్ లో సందేశం పంపితే క్షణాల్లో గ్రూప్స్ లోకి వెళ్లడం తో రక్తదాతలు రక్త అవసరమైన వారిని సంప్రదించి హాస్పిటల్స్కు,బ్లోడ్ బ్యాంక్స్ కు వెళ్లడం జరుగుతుంది. కొన్ని వేళా మంది ప్రాణాలు సామాజిక మాధ్యమాల ప్రచారం తో కాపాడటం జరిగిందింతే వీటి ప్రభావం ఎంతో అంచనా వేయగలం.



**59 పర్యాయాలు రక్తదానం చేసిన సామాజిక వేత్త వుట్టా రామకృాష్ణ రక్తదాత రామకృాఎష్ణ సేవలు అభినందనీయం ...** ఒక మనిషి జీవితాన్ని కాపాడటమంటే మొత్తం మానవాళి నే కాపాడినట్లు అని మన పెద్దలు చెప్పారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మనం చేసే రక్తదానమే. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన వారు సాక్షాత్తు భగవంతుడితో సమానం. ప్రమాదా లలో తీవ్ర గాయాలపాలైన వారికి అవసరమైన రక్తం ఎక్కించడం ద్వారా ప్రాణాలు నిలుస్తున్నాయి. కొన్ని రకాల వ్యాధుల బారిన పడిన వారికి తరుచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అవసరమైన సమయం లో ఆరోగ్యవంతులు ఇచ్చే రక్తం విలువ వెలకట్టలేనిది. ఎవరైనా నిజాయితీగా రక్తదానం చేయాలి. ఎందుకంటే రక్తదానం చేసేవారిలో ఉన్న కొన్ని రకాల జబ్బులు వారికి తెలియకుండానే ఇతరులకు సంక్రమించే అవకాశం ఉంది. అనారోగ్యం తో బాధపడేవారు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కోవలోకే వస్తారు సీడప్ లో పనిచేస్తున్న సామాజిక కార్యకర్త వుట్టా రామకృాఎష్ణ. ప్రపంచ రక్తదాతల వారోత్సవాలు పురస్కరించుకొని రక్తదాత వుట్టా రామకృాఎష్ణ గురించి తెలుసుకోవాల్సిన అవసరం వుంది. అనకాపల్లి జిల్లా మాడుగుల కు చెందిన రామకృాఎష్ణ గత కొన్నేళ్లుగా ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృాఎద్ధి సంస్థ లో పని చేస్తూ తీరిక వేళల్లో తెలుగు రాష్ట్రాలలో రక్తదానం పై అవగాహన కల్పిస్తున్నారు. సామాజిక వేత్త వుట్టా రామకృాఎష్ణ ఇప్పటివరకు 59 సార్లు రక్తదానం చేయడం ద్వారా పలువురి మన్ననలను పొందుతూ, యువతకు ఆదర్శప్రాయమవుతున్నారు. రక్తాన్ని సేకరించడంతోపాటు తాను ముందుండి రక్తదానం చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తున్నారు. రక్తదానం అంటే ఒక పిచ్చి అనుకోవాలి. రక్తదానం చెయ్యడమే కాకుండా ఎందరిచేతో రక్తదానం చేయించడం జరిగింది. రక్తదానం గత 26 ఏళ్లగా చేస్తున్నప్పటికీ ఉదోగారిత్యా హైదరాబాద్ వెళ్లిన తర్వాత 18 ఏళ్లగా చేస్తున్న రక్తదానం మాత్రం 59 సార్లు చేసినట్టుగా తెలుస్తుంది. రామకృాఎష్ణ ఎక్కువుగా యువత తో మొదటిసారిగా రక్తదానం చేయించడానికే ప్రోత్సహిస్తారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చెయ్యడం పరిపాటిగా పేర్కోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో రామకృాఎష్ణ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో అప్పటి హోమ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సినీ ప్రముఖులు హాజరైన సందర్భలున్నాయి. రామకృాఎష్ణ సేవలకు అలహాబాద్ అప్పటి చీఫ్ జస్టిస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అంబటి లక్ష్మణ రావు మెచ్చుకొని రెడ్ క్రాస్ లో వివిధ బాధ్యతలు అప్పగించారు. తీరికి వేళల్లో యువతకు, కళాశాల విద్యార్థులకు రక్తదానం పై, సామాజిక భాధ్యతగాపై అవగాహనా కల్పిస్తూ మొదటి సారి రక్తదానం చేసేటట్టు ప్రోత్సాహం ఇచ్చేవారు. రక్తదానం కోసం సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పిస్తూ దాతల సహకారం తో ఇప్పటికి సుమారు 1400 మందికి పైగా కొత్తవారిని ప్రోత్సహించి రక్తదానం చేయించడం జరిగింది. వాట్సాప్ గ్రూవులు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటలలో చికిత్స పొందుతున్నవారికి ఏడాది కి సుమారు 400 నుండి 600 మందితో నేరుగా హాస్పిటల్ కు వెళ్లి రక్తం ఇప్పించడం జరుగుతుంది. రామకృాఎష్ణ పిలువు కు దాతలు కూడా సకాలం లో రక్తాన్ని అందిస్తున్నారు. భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరమని, రక్తదానం ద్వారా కేన్సర్ బారిన పడే అవకాశాల్ని తగ్గించి నివారించవచ్చని వైద్యులు పేర్కొన్నట్టు రామకృాఎష్ణ తెలిపారు.ప్రతి 3 నెలలకు మగవారు, ప్రతి 4 నెలలకు మహిళలు రక్తదానం చెయ్యవచ్చని తెలిపారు. తాను ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేస్తానని, ప్రతి ఒక్కరు రక్తదానం చెయ్యడానికి ముందుకు రావాలని కోరారు. రక్తదానం పై అవగాహన కు ఇప్పటివరకు మూడు సార్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ గవర్నర్ల చేతులమీదుగా ఉత్తమ మోటివేటర్ గా, ఉత్తమ సేవ అవార్డు తో పాటు రెండు బంగారు పథకాలు, ఒక సిల్వర్ పతాకం రామకృాఎష్ణ అందుకున్నారు. రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్న వాళ్ళు ఎవ్వరైనా ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని ఇటీవల సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళ వారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేదల గడపకు చేరుతుం దన్నారు. ఎన్నికల రోడ్ ఉండటం వలన కళ్యాణలక్ష్మీ చెక్కుల విషయంలో కొద్దిగా ఆలస్యం అయిన్నప్పటికి లబ్దిదారులందరికి చెక్కులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జెడ్పిటీసీ గోళి ప్రణీతాపింగల్ రెడ్డి,వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్, గోళి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్,పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బానుచందర్ గౌడ్,మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,సందిగారి బస్వయ్య,మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,ఆగమయ్య గౌడ్,పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, టంట లక్ష్మయ్య,నెల్లుట్ల చంద్రవాస్,పంజాల వెంకటేష్ గౌడ్, బెండె ప్రవీన్, సామల వేణు,నరేష్,కాసుల రఘునందన్ గౌడ్,ఎండి మోయిన్, తుమ్మల నరసింహ రెడ్డి,పంజాల శ్రీనివాస్,తాళ్ల శ్రీనివాస్,సోమ ముత్యాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,దూదల మధు, ఉప్పలాంచి శ్రీకాంత్, పేరబోయిన బస్వారాజ్,సోమ శివకుమార్ పాల్గొన్నారు.

# కూనూరు గ్రామములో ట్రాక్టర్ యూనియన్ ఎన్నిక

భువనగిరి, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని కూనూరు గ్రామములో నూతనంగా ట్రాక్టర్ యూనియన్‌ను ఏర్పాటు చేయడం జరిగినది. యూనియన్ శ్రీ రేణుక ఎల్లమ్మ ట్రాక్టర్ యూనియన్ పేరుతో ఎన్నిక నిర్వహించుకున్నారు. యూనియన్ అద్యక్షులుగా నుచు పోచయ్య, ఉపాధ్యక్షులుగా ముద్దంగుల రాజు, ప్రదాన కార్యదర్శిగా దొమ్మాటి నర్సింహ, కోశాధికారిగా నుచు రాములు, కమీటి సలహదారులుగా దొమ్మాటి లక్ష్మయ్య, బుషిగంపాల ఉప్పలయ్య, పాశం మహేష్, కమీటి సభ్యులుగా బుగ్గ రమేష్, పాలడుగు మల్లేష్, ముద్దంగుల స్వామి, కానూరు మధు, గుండ్ల కుమార్, నుచ్చు మహేష్, నుచు రవి, నుచు అనిల్‌లను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించారు.



★ హరితహర చెట్లను నరికివేత

★ భువనగిరి మున్సిపాలిటిలోని పలు ప్రాంతాలలో పర్మిషన్ లేని సైన్ బోర్డులు

★ మున్సిపాలిటి అధికారులకు పట్టని వైనం

# ప్రభుత్వ స్థలాలలో ప్రైవేట్ బోర్డు మున్సిపాలిటి ఆదాయానికి గండి

భువనగిరి మేజర్‌న్యూస్ఃగత బీఆర్ఎస్ ప్రభుత్వం భువనగిరి మున్సిపాలిటిని గ్రీన్ మున్సిపాలిటిగా భావించి మున్సిపాలిటి పరిదిలో హరితహరం క్రింద చెట్లను నాటితే,కొంత మంది వ్యాపారస్తులు వాటిని నరికివేయడం చేయడం జరుగుతున్న సంబందిత అధికారులు తెలిసిన ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. భువనగిరి పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని డోల్ఫిన్ హోటల్ యాజమాన్యం హరిత హరంలో పెంచిన చెట్లను నరికి వేసి వారి హోటల్ బోర్డును ఏలాంటి పర్మిషన్ లేకుండ ఏర్పాటు చేసినారు. నిత్యం అధికారులు చూస్తుఉన్న ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం మతలబు ఏమిటి అని పట్టణ ప్రజలు అంటున్నారు. చెట్లను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు వేలకు వేలు ఖరు చేస్తుంటే ,కొంత మంది తమకు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని లేనిచో భువనగిరి పట్టణంలోని షాపుల వారు కూడ చెట్లను తీసివేయడం జరుగుతుంది.




# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలను రాబట్టాలి

## ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో ఎంఈఓ కస్తుర్బా, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో విద్యుత్, టాయిలెట్లు, ప్రహారీ గోడ నిర్మాణం తాగునీరు తదితర మౌళిక సదుపాయాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మూతబడిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీల ద్వారా పూర్వవైభవం తీసుకురావడం జరుగుతుం దన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి బాలికల పాఠశాల, కళాశాల వద్ద ఈవ్ టీజింగ్, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారికి ఆదేశించారు. తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. తదనానంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# నగదు బదిలి పై రాష్ట్ర ప్రభుత్వం హామీని ఇవ్వాలి : మద్దెపురం రాజు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః గొర్రెల పంపిణీ పథకానికి అవసరమైన నిధులను విడుదల చేసి డిడిలు చెల్లించిన లబ్దిదారులకు నగదు బదిలి ద్వార వెంటనే అమలు చేయాలని గొర్రెల మేకల పెపంకపుదారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యలయంలో జిల్లా కమీటి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగేకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గొర్రెల పంపిణీ పథకంను కొనసాగిస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి 6 నెలలె గడుస్తున్న ఇచ్చిన హామీని అమలు చేయడంలేదని అన్నారు. జిల్లా సుమారుగా 13,700మందికి రెండవ విడుత గొర్రెలు రావల్సి ఉన్నదని,347 మంది తమ వంతు వాటాగా 43,750 చోప్పున జిల్లా కలెక్టర్ ఖాతాలో జమచేసారని తెల్పారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పథకంను అమలు చేయాలని,కాని డిడిలు తిరిగి ఇచ్చే ఆలోచన చేయవద్దు అని అన్నారు. వృత్తి రీత్య ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రభుత్వం 10లక్షల ఎక్స్‌గ్రేసియ ఇవ్వాలని,50 సంవత్సరాలు నిండిన వారికి 5వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు దయాంయల నరసింహ,ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైల్యం,కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ,జిల్లా కమీటి సభ్యులు ర్యాకల శ్రీనివాస్,పాక జహంగీర్,మల్లేష్,రాజలింగం తదితరులు పాల్గోన్నారు.